# ఇంటి అనుమతులు సులభతరం




బోడుప్పల్ కార్పొరేషన్ కార్యాలయం

- టీఎస్‌బీపాస్‌కు అనూహ్య స్పందన
- అనుమతుల జారీలో పారదర్శకత
- రాష్ట్రంలో బోడుప్పల్‌కు నాలుగో స్థానం
- మూడేండ్లలో 6,102 దరఖాస్తులు

**బోడుప్పల్, సెప్టెంబర్30:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికెట్(టీఎస్‌బీపాస్)కు టీఎస్‌బీపాస్‌కు బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధి గృహనిర్మాణదారులు, బిల్డర్ల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇంటి అనుమతుల కోసం చెప్పులు అరిగేలా తిరిగినా..ముడుపులు చెల్లించనిదే ఫైల్ ముందుకు జరిగేదికాదు. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దూరదృష్టితో తీసుకువచ్చిన టీఎస్‌బీపాస్‌తో ఇంటిఅనుమతులు సకాలంలో జారీ కావడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నిర్మాణాలు సాగుతున్నాయి. పారదర్శకమైన ఇంటి అనుమతుల జారీతో బోడుప్పల్‌కు రాష్ట్రంలో నాలుగోస్థానం దక్కింది. ఎలాం టి లంచాలు లేకుండా సులభంగా,సరళంగా ఇంటి పర్మిషన్లు లభించడంతో గృహనిర్మాణదారులు, బిల్డర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### రూ.80కోట్ల మేర ఆదాయం సమకూరింది



ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ఇంటి అనుమతులు జారీ అవుతున్నాయి.గడిచిన మూడేండ్లలో టీఎస్‌బీపాస్ నుంచి 6102 దరఖాస్తులు అందాయి. ఇందులో దస్తావేజులు,తదితర లోపాల కారణంగా 550 తిరస్కరణకు గురికాగా 5552 అనుమతులు జారీ చేశారు. దీనితో మున్సిపల్ కార్పొరేషన్‌కు సుమారు. రూ.80కోట్ల మేర ఆదాయం సమకూరింది. టీఎస్‌బీపాస్ ద్వారా ఇంటి అనుమతుల జారీలో ఎలాంటి సమస్యలు, ఫిర్యాదులున్నా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చు. **–సామల బుచ్చిరెడ్డి (మేయర్, బోడుప్పల్)**

### అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం...



టీఎస్‌బీపాస్ నిబంధనల మేరకు మాత్రమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలి. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కూల్చివేతలకు కూల్చివేతలకు సిఫారస్ చేస్తాం. గృహనిర్మాణదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్‌బీపాస్ ద్వారా పారదర్శకంగా ఇంటి అనుమతులు జారీచేస్తుంది. అక్రమనిర్మాణాలు చేపట్టి గృహనిర్మాణదారులు వ్యయప్రయాసలకు లోనుకావద్దు.

**-వేణుగోపాల్‌రెడ్డి (మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్)**

## తీరిన బర్సీగూడ దశాబ్దాల కల



బర్సీగూడను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ ఉత్తర్వుల కాపీని ఆ గ్రామ కో-ఆప్షన్ సభ్యులు నర్సింహారెడ్డికి అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర, సెప్టెంబర్ 30:** బర్సీగూడ గ్రామ దశాబ్దాల కల తెలంగాణ ప్రభుత్వ హయాంలో నిజమైందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. కీసర మండలం భోగారానికి అనుబంధ గ్రామంగా ఉన్న బర్సీగూడ గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీచేసిన రెవెన్యూ గెజిట్ ఉత్తర్వుల కాపీని ఆ గ్రామ కో–ఆప్షన్ సభ్యులు నర్సింహారెడ్డి, భోగారం గ్రామ రైతు కన్వీనర్ నర్సింహారెడ్డికి శనివారం మంత్రి మల్లారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలుపొంది మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## హక్కులపై పౌరులకు అవగాహన ఉండాలి




కొర్రెములలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30:** ప్రతి పౌరుడు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సూచించారు. మండల పరిధి కొర్రెములలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం ఆ గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ప్రతి దళిత బిడ్డ ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నందకిశోర్, ఎంపీటీసీ వినోద, ఉప సర్పంచ్ రాజు, ఆర్ఐ పద్మాచారి, డీవీఎంసీ సభ్యులు రాములు, సాంఘిక సంక్షేమాధికారి జ్యోతి, మాజీ సర్పంచ్ నాగరాజు, పంచాయతీ సభ్యులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు సీఎం కేసీఆర్ అండ



గోధుమకుంటలోని తీగల నారాయణ చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి

**కీసర, సెప్టెంబర్ 30:** కీసర మండలం గోధుమకుంటలోని తీగల నారాయణచెరువులో శనివారం మత్స్యశాఖ నుంచి వచ్చిన 45,000వేల చేప పిల్లలను సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు,పంచాయతీ సభ్యులు కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మత్స్యకారులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని అనారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిరణ్‌జ్యోతి, పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు పరిష్కరించండి..

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 30:** దళితుల సమస్యలు పరిష్కరించాలని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డిని శనివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాంపల్లి గ్రామానికి చెందిన దళితులు మంత్రిని శాలువాతో సత్కరించి సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి దళితుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్, పార్టీ అధ్యక్షులు శ్రీధర్, మాజీ ఎంపీటీసీ మల్లేష్, దళిత సంఘం నాయకులు,కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ క్రిస్టియన్ బోర్డు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సునీతాపాల్

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30:** నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా కే.సునీతాపాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బోర్డు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు సురేశ్ తెలిపారు. మండల పరిధి చౌదరిగూడలోని జాయ్ ఫౌండేషన్‌లో శనివారం నేషనల్ క్రిస్టియన్ బోర్డు సమావేశం శనివారం జరిగింది.

ఈ సందర్భం గా రాష్ట్ర మహిళా విభాగం కమిటీని నియమించారు. ఉపాధ్యక్షురాలిగా జ్యోతి, కార్యదర్శిగా దుర్గ, కోశాధికారిగా ప్రణిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్రిస్టియన్ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టేలా మహిళా కమిటీలు కృషి చేయాలన్నారు.

ఈ సమావేశం లో మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పాల్, కార్యదర్శి జాషువా, చౌదరిగూడ పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి రిటైర్డ్ కార్మికులకు అపరిమిత వైద్య సదుపాయాలు కల్పించాలి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 30:** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు అపరిమిత వైద్య సదుపాయాలు కల్పించాలని సీఎం ముఖ్యకార్యదర్శి, సింగరేణి కోల్ ఇండియా మాజీ చైర్మన్ ఎస్ఎస్ నర్సింగ్ రావుకు శనివారం రిటైర్డ్ కార్మికులు వినతి పత్రం అందజేశారు.

మండల పరిధి సుప్రభాత్ టౌన్‌షిప్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వేణుమాధవ్ ఆధ్వర్యంలో శనివారం ప్రగతిభవన్‌లో వినతి పత్రం అందజేశారు. సింగరేణి లాభాల వాటాలో 10శాతం రిటైర్డ్ కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల్ మైన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కే.ఆర్.సీ.రెడ్డి, బాబూరావు, రవీందర్‌రెడ్డి, వేణుమాధవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**బోడుప్పల్, సెప్టెంబర్30:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ నగరపాలక సంస్థ 3వ డివిజన్ కార్పొరేటర్ చందర్‌గౌడ్ కోరారు. శనివారం డివిజన్ పరిధిలోని ఎంఎల్ఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత హోమియోపతి శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కాలనీవాసులకు డాక్టర్ అనిల్ బృందం వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్నగౌడ్, డాక్టర్‌తేజస్విని, డాక్టర్‌సంయుక్త, డాక్టర్ మోహరాజ్,డాక్టర్‌యుకేశ్, డాక్టర్‌మౌనిక, వైద్య విద్యార్థులు కృష్ణ, చైత్యన్య స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతోనే ప్రశాంతంగా నిమజ్జనం

**ఘట్‌కేసర్ రూరల్,సెప్టెంబర్30:** అన్ని శాఖల సమన్వయంతో వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ యం.మహేందర్ రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. మండపాల వివరాలు ముందుగానే తెలుసుకుని భద్రతా ఏర్పాట్లను చేశామన్నారు.అన్ని శాఖల సమన్వయంతో లక్ష్మీనారాయణ చెరువు వద్ద నిమజ్జనాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లకు ధన్యవాదాలు ఆయన తెలిపారు.

## పలు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన

**కీసర, సెప్టెంబర్ 30:** కీసర మండలం చీర్యాల్ గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ,అంగన్‌వాడీ కేంద్రం వద్ద సీసీ రోడ్డు నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రంపై డ్వాక్రా మహిళా భవన నిర్మాణం పనులు, ప్రభుత్వ దవాఖాన ప్రారంభోత్సవంకు సంబంధించి మొత్తం రూ.36లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శనివారం సర్పంచ్ ధర్మేందర్,వార్డు సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. క్రార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డుసభ్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నేడు బోడుప్పల్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

**బోడుప్పల్, సెప్టెంబర్30:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో రూ.489కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకుఉ మంత్రి చామకూర మల్లారెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మేయర్ బుచ్చిరెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సకాలంలో హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ బుచ్చిరెడ్డి కోరారు.

## పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్,సెప్టెంబర్30:** పోచారం మున్సిపాలిటీలో చేపట్టే రూ.1కోటి, 5లక్షల అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది.శనివారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు,భూగర్భ డ్రైనేజీ,బతుకమ్మ పండుగ ఏర్పాట్లు,వీధి కుక్కల నియంత్రణ,ఎల్ఐజీ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏర్పాటు తదితర అంశాలపై పాలకవర్గం సమావేశంలో సభ్యులు చర్చించారు.సమావేశంలో కమిషనర్ వేమన రెడ్డి,కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**బోడుప్పల్, సెప్టెంబర్30:** బోడుప్పల్ కళానగర్‌కు చెందిన సదుల రమేశ్, బాలచిత్తారినగర్‌కు చెందిన వెంకటేశ్ ఇటీవల అనారోగ్యానికి గురైయ్యారు. మంత్రి మల్లారెడ్డి,కార్పొరేటర్ వెంకటేవ్‌యాదవ్ చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రమేశ్‌కు రూ.42వేలు, వెంకటేశ్‌కు రూ.17వేలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కులను శనివారం కార్పొరేటర్ వెంకటేశ్‌యాదవ్ తననివాసంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లోకేశ్, యాదయ్య, రవి, రాంచందర్, మల్లేష్, బాలరాజు, శ్రీనివాస్, శేఖర్, అంజద్, రహీం, మహేందర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మేడ్చల్, సెప్టెంబర్ 30:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ దవాఖానలో శనివారం అనాథ విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అల్వాల్ అయూష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 32 మంది విద్యార్థులకు కంటి పరీక్షలతో పాటు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో దవాఖాన డైరెక్టర్ డాక్టర్ ఆలీబేగ్, ఏవో సురేశ్, పీఆర్‌వో దుర్గా ప్రసాద్ రెడ్డి, సూపర్‌వైజర్ గోపాల్ రెడ్డి, ప్రసాద్, రాజ్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.